# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 151 | పేజీలు : 08 | మంగళవారం | 09-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# స్కూళ్ల కుదింపు..

## రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు

- తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత ఫైర్
- 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణమన్న కవిత
- ఈ నిర్ణయం పేద, బాలికల విద్యకు గొడ్డలిపెట్టని విమర్శ
- గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్షించలేదని ఆరోపణ



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని టీఆర్ఎస్ చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఈ నిర్ణయం పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉందని ఆమె ఆరోపించారు.సోమవారం విడుదల

# లక్ష ఇళ్లు కట్టి పేద ప్రజలకు ఇస్తాం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

దేశంలో 6 పెద్ద (ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్) నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో వాతావరణం ఎలా ఉందో చూశామని, కాలుష్యం వల్ల ఢిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారని పేర్కొన్నారు. దేశంలోని అన్నీ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయన్న ఆయన హైదరాబాద్ మాత్రం నివాసానికి అనుకూల నగరమని కొనియాడారు. పెద్ద నగరాల్లో ఉన్న సమస్యలు ఇక్కడ లేకుండా చేసేందుకు నిపుణులతో కమిటీ వేశామని, పాలనా సమన్వయం కోసమే 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ కార్పొరేషన్‌లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు.అంతకు ముందు రూ.1674.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ముందుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం, మియాపూర్‌లో ద్విముఖ పైవంతెన, 2 అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు ఆరు వరుసల ద్విముఖ పైవంతెన, శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మియాపూర్ లక్ష్మీనగర్‌లో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.ఎన్నికలకు 6 నెలల ముందు

2



రాజకీయం మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను పంపిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు గులాంలా ఎందుకు పనిచేస్తున్నారని ఆయన నిలదీశారు. ఇక్కడ ఉన్న ప్రజలు మీకు ఓట్లు వేయలేదా? అని ప్రశ్నించారు.రెండేళ్లలో ఏం చేయలేదని తనను అడుగుతున్నారని ముందు మీరేం చేశారో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు నీటి పారుదల ప్రాజెక్టు నిధులు రాకుండా అడ్డుపుల్ల పెట్టారని ధ్వజమెత్తారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అంటున్న వీళ్లు మూసి

# బొగ్గు రంగానిదే కీలక పాత్ర



2

- నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర: కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి
- రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని



2

## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

- కేసీఆర్ పంథాలోనే రేవంత్ నడుస్తున్నారని ఎద్దేవా
- పాలమూరు ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదని ధ్వజం
- జాతీయ హోదాపై కాంగ్రెస్ ఆరోపణల తిరస్కరణ
- కిషన్ రెడ్డిని పొలిమేరల్లోకి రానివ్వబోమన్న రేవంత్ వ్యాఖ్యలపై ధ్వజం
- తెలంగాణ ఏమైనా రేవంత్ జాగీరా అంటూ మండిపాటు

# తెలంగాణను రుతుపవనాలు

## జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్


తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి.

**తెలంగాణకు సకాలంలోనే నైరుతి**

ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది.

- కేరళ, తమిళనాడు, కర్ణాటకలో లపూర్తిగా విస్తరించిన నైరుతి పవనాలు
- ఏపీ, మహారాష్ట్రలో 30 శాతం లవిస్తరించిన నైరుతి రుతుపవనాలు
- జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

2




# బురద జల్లుతున్నారు

- పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు: సీఎం చంద్రబాబు
- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న
- గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదంటూ ఫైర్
- ఆక్వా రైతులకు అండగా ఉంటాం.. కేంద్రంతో మాట్లాడుతున్నామని భరోసా

హైదరాబాద్ పల్స్,అమరావతి

పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు.గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ'

2



## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ పై సస్పెన్షన్ వేటు

2

## ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ అబద్ధం చెబుతున్నారు: బీజేపీ

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

## తక్షణమే దాడులు ఆపాలన్న భారత్



2

- పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు
- అంతర్జాతీయ సమాజానికి ఆందోళనకరమన్న భారత్
- దాడులు ఆపాలని సూచన
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన
- దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని హితవు

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన క్షిపణి దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ సమాజానికి అత్యంత ఆందోళనకరంగా మారాయని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇరు పక్షాలు తక్షణమే దాడులను ఆపి, ఉద్రిక్తతలను

# స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం

హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం




- హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

2

# స్కూళ్ల కుదింపు..

**మొదటి పేజీ తరువాయి**

చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని ఆయన గణాంకాలను వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పాఠశాలల హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటిపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో రాష్ట్రం విద్యా రంగంపై చర్చ మరోసారి తీవ్రస్థాయికి చేరింది. కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

# బొగ్గు రంగానిదే కీలక పాత్ర

**మొదటి పేజీ తరువాయి**

మండిపడ్డారు.గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి

# లక్ష ఇళ్లు కట్టి పేద ప్రజలకు ఇస్తాం

**మొదటి పేజీ తరువాయి**

ప్రక్షాళనకు సహకరించమని బీజేపీ ఎంపీలు అడగాలి కదా అని చెప్పారు.

**నేను ఒప్పిస్తే ఆయన ఆపుతున్నారు**

తాను ఢిల్లీకి వెళ్లిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి అన్ని పనులకు అడ్డుతగులుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీకి ఇద్దరం కలిసి వెళదాం అంటే కిషన్‌రెడ్డి రావట్లేదన్నారు. తాను మోదీని కలిసిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి కలుస్తున్నారని, తాను ఏ కేంద్రమంత్రిని కలిస్తే 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి కలుస్తున్నట్లు చెప్పారు. తాను వెళ్లి ప్రాజెక్టుల కోసం ప్రధానిని, కేంద్రమంత్రులను ఒప్పిస్తే, నిధులు, ప్రాజెక్టులు ఇస్తే కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డి పేరు వస్తుందని కిషన్‌రెడ్డి కర్ర అడ్డం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా కేసీఆర్?పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 12 ఏళ్లుగా ప్రధాని మోదీ ఏం చేశారో రెండేళ్లు సీఎంగా తాను ఏం చేశానో చర్చకు సిద్ధమన్నారు. గాజులరామారంలో వంద ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. విశ్వనగరంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.హైదరాబాద్ నగరంలో లక్ష ఇళ్లు కట్టించి ప్రజలకు కేటాయిస్తామని, ఏ ప్రాంతం వారికి అక్కడే ఇల్లు కట్టించి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూములు గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు రూ.10 వేల కోట్లు చెల్లించామన్న ఆయన మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు కొనిచ్చినట్లు తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వల్లే లాభాల్లోకి వచ్చిందన్నారు.

# బురద జల్లుతున్నారు

**మొదటి పేజీ తరువాయి**

పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

**భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు**

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు.ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

**రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు."అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

**గోదావరి జిల్లాలకు పెద్దపీట**

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు**

తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు

# తెలంగాణను రుతుపవనాలు

**మొదటి పేజీ తరువాయి**

**వ్యవసాయ రంగానికి ఊతం**

భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది.

**నీటి వనరుల పునరుద్ధరణ**

ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది.

**నీటితోనే బతుకు**

వర్షాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు సంభవిస్తాయి. వానలకు చెరువులు నిండటంతో ప్రభుత్వం ఉచితంగా వదిలే చేప పిల్లలు వేగంగా పెరుగుతాయి. ఇది మత్స్యకారుల కుటుంబాలకు భారీ ఆదాయాన్ని ఇస్తుంది. భూమిలో తేమ పెరిగి తాటి, ఈత చెట్లు ఏపుగా పెరుగుతాయి. దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో వీడదీయలేని అనుబంధం ఉంది.

**ఆర్థిక వ్యవస్థకు బలం**

ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహర కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి.

**పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి**

జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్ విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

**మొదటి పేజీ తరువాయి**

పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ ఈ ప్రాంత ప్రాజెక్టుల కోసం పోరాడలేదని విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నడిచిన దారిలోనే రేవంత్ సైతం పయనిస్తున్నారని.. ఆ కారణంగా కేసీఆర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని ఆమె హెచ్చరించారు.సీఎం రేవంత్‌కు కేవలం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదని అరుణ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆమె పూర్తిగా కొట్టిపారేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు చట్టంలో పెట్టలేదని నిలదీశారు.రాష్ట్ర బీజేపీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ పొలిమేర కూడా దాటనివ్వబోమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ తీవ్రంగా మండిపడ్డారు. "పొలిమేర దాటనీయకపోవడానికి తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లలేకనే చుట్టూ భారీ సెక్యూరిటీ పెట్టుకుని తిరుగుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో రేవంత్‌నే తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను గమనిస్తున్నారని అరుణ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తోందని.. అదే సమయంలో బీజేపీకి ప్రజా మద్దతు క్రమంగా పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో తదుపరి తమ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

**మొదటి పేజీ తరువాయి**

తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది.ఈ ఘర్షణలకు ఇప్పటికే 100 రోజులు దాటిపోయాయని, దీనివల్ల అమాయక ప్రజలు అపారమైన మానసిక, శారీరక క్షోభను అనుభవిస్తున్నారని భారత్ పేర్కొంది. ఈ యుద్ధ ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరింది.మరోవైపు ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీ, ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. భారతీయులు ఎవరూ ఇరాన్ ప్రాంతానికి ప్రయాణాలు చేయవద్దని సూచించాయి. ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయ పౌరులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాల ద్వారా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని అత్యవసర అడ్వైజరీ ఇచ్చాయి. ఇప్పటివరకు సుమారు 2,361 మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి**

విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో ఈ విషాదం ఘటన చోటుచేసుకుంది.స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో కన్వేయర్ ద్వారా హాట్ మెటల్ (మరుగుతున్న ఉక్కు ద్రవం) ఉన్న ల్యాడిల్స్‌ను తరలిస్తుండగా అవి ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో అత్యధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఉక్కు ద్రవం... కింద పనిచేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, సమీపంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ పై సస్పెన్షన్ వేటు

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ రెవెన్యూ శాఖలో భారీ భూ దందాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 2013-18 మధ్య హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన సమయంలో రాము నాయక్ పలు అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలన చేస్తుండగా ఈ లీలలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్లో గజం రూ.2 లక్షలకు పైగా పలికే హైకోర్టు సమీపంలోని హౌసింగ్ బోర్డు స్థలాన్ని, గతంలో తొలగించబడిన వర్క్ ఇన్‌స్పెక్టర్ భార్య పేరిట 2018లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. దీనికి సహకరించిన నాటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్‌పైనా విచారణకు ఆదేశించారు.విజయ్‌నగర్ కాలనీ, లక్ష్మీగూడ సహా పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలను అక్రమంగా బదిలీ చేసినట్లు రాము నాయక్‌పై 2017 నుంచి కేసులు ఉన్నాయి. ఈ దందాకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్‌ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించగా, మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌ను సస్పెండ్ చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని మంత్రి హెచ్చరించారు.

# ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ అబద్ధం చెబుతున్నారు: బీజేపీ


**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసేందుకు ప్రయత్నించానని రేవంత్ రెడ్డి చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆయన విమర్శించారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడుతూ, ఫడ్నవీస్‌తో భేటీ కోసం రేవంత్ రెడ్డి ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని, ఈ విషయాన్ని ఫడ్నవీస్ కార్యాలయమే స్పష్టం చేసిందని తెలిపారు. నెల రోజుల క్రితం ఒక మంత్రి (ఉత్తమ్) అపాయింట్‌మెంట్ కోరారని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రే స్వయంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# ఇస్నాపూర్‌లో ప్రజా పాలన ప్రత్యేక కార్యక్రమం

**మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత సూచనలు**

**సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ విరుద్ధంగా హెచ్చరిక; ఓటర్ జాబితా నిర్ధారణ ఆహ్వానం**



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08 :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం నిర్వహించిన ప్రజా పాలన ప్రత్యేక కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు నేరుగా అధికారులు, శాఖల ప్రతినిధులకు తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించగా, కో-ఆప్షన్ సభ్యులు, ఎంఆర్ఓ, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులుగా ఉన్న ప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, సూచనలు నేరుగా అధికారుల వద్దకు తెచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత కార్యక్రమంలో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఉదహరించారు. వారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి, జంతుజాలానికి మరియు ప్రజారోగ్యానికి కలిగే హానులను వివరించి, పర్యావరణ అవగాహన పెంచే చర్యలపై లోకాలను ఆకర్షించారు.అదే సమయంలో సుమలత ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి వ్యక్తి తమ పేరు ఓటరు జాబితాలో ఉన్నదో లేదో తప్పక పరిశీలించాలని, అవసరమైతే మార్పులు, చేర్పులు చేసినుకోమని సూచించారు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఓటు కీలకమని, ఓటింగ్ అధికారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని పరోక్షంగా గుర్తుచేశారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజల సమస్యలు నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి చేరి వాటి పరిష్కారానికి అవగాహన మరియు తక్షణ ప్రయత్నాలు జరగనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి



సమాచారం అందించి, ప్రజలు అందుబాటులో పెట్టబడిన ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రజలు పారిశుద్ధ్యం, లైటింగ్ సమస్యలు, నీటి సరఫరా, రోడ్లు మరమ్మతులు వంటి అంశాలను సూచించినట్టు మరియు ఆ సమస్యలపై సంబంధిత శాఖలు చర్యలు చేపట్టేలా నోట్లు తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం తర్వాత ప్రజలు ప్రశంతితో వెళ్లిపోయారు మరియు భవిష్యత్ సమావేశాల్లో కూడా భాగస్వామ్యం కొనసాగిస్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం సభ పూర్తి స్థాయిలో విజయవంతంగా ముగిసినట్లుగా మున్సిపల్ అధికారులు ప్రకటించారు.

# నకిలీ నంబర్ ప్లేట్‌తో వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు ; జిల్లా ఎస్పీ

**నకిలీ నంబర్ ప్లేట్‌తో వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు.**

**తప్పుడు నంబర్ ప్లేట్లను వినియోగించే వారిపై ప్రత్యేక నిఘా.**

**అక్రమాలకు పాల్పడే వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు..**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుల తనిఖీలలో నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తూ వాహనం నడుపుతున్న వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, తేది: 22-05-2026న పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ఒక స్కూటర్‌కు ఈ-చలానా విధించారు. అనంతరం ఆ స్కూటర్ నంబర్‌కు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు విచారణ చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో సంగారెడ్డి పాత బస్ స్టాండ్ వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా అదే నంబర్ (టి.ఎస్ 12 ఇ.వి 2299) కలిగిన స్కూటర్‌ను గుర్తించడం జరిగింది. నిందితుడు తన అసలు వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌కు బదులుగా నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చి, ట్రాఫిక్ చలానాలు మరియు చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకునాలనే ఉద్దేశంతో వాహనాన్ని నడుపుతున్నట్లు తేలింది. నిందితుడి వివరాలు: పూజారి అరుణ్ కుమార్ గౌడ్, దౌల్తాబాద్ గ్రామం, హత్నూర మండలం, సంగారెడ్డి జిల్లా. జిల్లాలో ఎవరైనా తప్పుడు నంబర్ ప్లేట్లను వినియోగించినా, వాహన నంబర్ స్పష్టంగా కనిపించకుండా చేసినా, లేదా ఇతర అక్రమాలకు పాల్పడినా వారిపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కమల్ కుటుంబానికి అండగా మాజీ ఉప సర్పంచ్ బోయినపల్లి నాగేశ్వరరావు



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన యువకుడు వల్లపుదాసు కమల్ ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయినపల్లి నాగేశ్వరరావు మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కమల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాగేశ్వరరావు, ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మానవత్వాన్ని చాటుకుంటూ బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.3,000 నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమల్ అకాల మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఇలాంటి కష్టకాలంలో ప్రతి ఒక్కరూ బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలని, సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో అందరితో స్నేహపూర్వకంగా మెలిగే కమల్ మరణం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకుని ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి బిక్షం, బోయినపల్లి మల్లయ్య, కొప్పుల వీరన్న, గునిగంటి రామూర్తి, తిరుమల వెంకన్న, బోయినపల్లి వెంకన్న, కొట్టయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.

# ఓల్డ్ బోయినపల్లిలో చెత్త సేకరణ అస్తవ్యస్తం, అధికారుల నిర్లక్ష్యం

**చెత్త డబ్బాల కన్నా బహిరంగ ప్రదేశాలే మిన్న అంటున్న ప్రజలు, కాలనీ వాసులు**

**మున్సిపాలిటీ అధికారుల పనితీరుపై అసహనం**

**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 08,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** గత కొన్ని నెలల నుండి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం.ఎం.సి ) పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ 262 లో చెత్త సేకరణ సమస్య రోజు రోజుకి పెరిగిపోతుంది తప్పా చర్యలు తీసుకోవడం శూన్యం,ప్రధాన విధుల్లో, రహదారుల్లో చెత్త సేకరణ డబ్బాల ఏర్పాట్ల విషయంలో ప్రజలు అగ్రహిస్తున్నారు. ప్రధాన రహదారులే చెత్త సేకరణ కేంద్రాలు అవ్వడం,డబ్బాలలో కన్నా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తూ ఉండడం ప్రజలకు,కాలనీ వాసులకు పరిపాటి అయింది. ముఖ్యంగా ప్రజల్లో,కాలనీ వాసులలో మున్సిపల్ యంత్రాంగం పట్ల విశ్వసనీయత కోల్పోతున్నారు.అవగహన కల్పించక పోవడం,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రచారాలు చేయక పోవడం,డివిజన్ స్థాయి అధికారులు కాలనీలలో క్షేత్ర స్థాయిలో పర్యటించక పోవడం అన్ని కూడా విడ్డురంగా ఉన్నాయి. గతంలో ఈ సమస్యలపై ఓల్డ్ బోయినపల్లి ప్రాంత మీడియా ప్రతినిధులు పత్రికలలో వేసిన స్పందించక పోవడం వారి అధికార దుర్వినియోగానికి నిదర్శనం. బట్టలు, కుళ్ళిన పండ్లు,మద్యం సీసాలు, కార్ల విడి భాగాలు, ఇంట్లోని వ్యర్థాలు, మొబైల్ వ్యర్థాలు ఇలా చాలా వ్యర్థాలు రోడ్లపై పేరుకపోతున్నాయి. ఇంకా అక్కడ వాహనాల అక్రమ పార్కింగ్లను పట్టించుకొనే నాధుడే లేడు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుకాణ యజమానులకు, పండ్ల వర్తాకులకు, సోఫాల తయారీ,పాన్ షాపుల నిర్వాహకులకు,టిఫిన్ సెంటర్స్, మొబైల్ షాప్స్ యజమానులకు, కాలనీ, బస్తీ వాసులకు ఇంటి ఇంటికి అవగాహన కల్పించాలని, ముఖ్యంగా చెత్త సేకరణ ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు లేదా మున్సిపల్ సిబ్బందిని నియమించడం, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలనీ చాలా మంది కోరుతున్నారు.ఈ చెత్త వల్ల వాహన దారులకు,నడక దారులకు దుర్గంధం,దోమల వల్ల అనారోగ్యం పలు అవుతున్నారు. ఇకనైనా ఓల్డ్ బోయినపల్లి మున్సిపల్ అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.









# కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటా : ముద్దం

**తెలంగాణ స్టేట్ బిల్డింగ్ మెటీరియల్ ఇన్‌డస్ట్రియల్ నాన్-రెసిడెన్షియల్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**ఓల్డ్ బోయిన్పల్లి, సికింద్రాబాద్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి, జూన్ 08 :** తెలంగాణ స్టేట్ బిల్డింగ్ మెటీరియల్ ఇన్‌డస్ట్రియల్ నాన్-రెసిడెన్షియల్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మద్దతు ప్రకటించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ర్యాలీ నిర్వాహకులకు తన సంపూర్ణ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్మికుల ఐక్యత సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# గ్రామసభలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయి

**తాళ్లగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ సట్లపల్లి గోవిందు గౌడ్**



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, షాద్నగర్ :** గ్రామసభలతోనే గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని నందిగామ మండలం తాళ్లగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ సట్లపల్లి గోవింద గౌడ్ అన్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు నేడు తమ గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాలం ప్రణాళికలు, వ్యవసాయం, బడిబాట, పారిశుద్ధ్యం పల్లె ప్రకృతి వన సన్నద్ధత, ఉపాధి హామీ లాంటి తదితర అంశాలపై పాలకవర్గం సమక్షంలో మరియు గ్రామ ప్రజలతో మమేకమై చర్చించడం జరిగిందని క్రమం తప్పకుండా ప్రతి ఒక్క గ్రామసభలలో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఈ అంశాలపై తమ తమ సలహాలు సూచనలు ఇవ్వాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామప్రజలు ఉపాధి హామీ అధికారి ప్రాథమిక వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# అనంతఖని హై స్కూల్ పదవ తరగతి ఆణిముత్యాలు

**పదవ తరగతి ఒకటి, రెండు ర్యాంకులు సాధించిన చిన్నారులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఒకటవ, రెండవ ర్యాంకులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకే వన్నెతెచ్చి ఉన్నత పాఠశాలకు, తల్లిదండ్రులకు వన్నెతెచ్చిన చిన్నారులు. ఒకటవ ర్యాంకును సాధించిన మామిడి ప్రత్యుష కు 545 మార్కులు వచ్చాయి.రెండవ ర్యాంక్ వచ్చిన పల్లపు కు శ్రీలేఖ 537 మార్కులు సాధించి తోటి విద్యార్థులను సైతం ఆశ్చర్యపరిచారు. సదరు విద్యార్థుల తల్లీ తండ్రులు కూలీపని చేసుకుంట్టూ పిల్లల్ని చదివించుకున్నారు. వీరి కష్టానికి పిల్లలు మంచి మార్కులు సాదిచడంతో హై స్కూల్ యాజమాన్యం వీళ్లని ఎంతో అభినందచింది. ఇరువిరి విద్యార్థినిలు స్కూల్ కీ మంచి పేరు తేవడం తో రిటైర్డ్ ఎంఈఓ ప్రభుదాయల్ ఇద్దరి వీద్యార్థినీలను శాలువాలతో సత్కరించడమే కాకుండా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఇరువురి చిన్నారులను ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుద్ధ్య మరియు డ్రైనేజీ పనులపై మాజీ కార్పొరేటర్ సమీక్షా

## బస్తీలలో ప్రజా సమస్యలపై ముందడుగు



**హైదరాబాద్ పల్స్ న్యూస్,జూన్ 08, ఓల్డ్ బోయిన్పల్లి :** సికింద్రాబాద్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 262 మరియు 264 డివిజన్లలో ప్రజా సమస్యలపై బస్తిలలో పర్యటన చేసి వివరాలను అడిగి తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్. బస్తీలలో కొనసాగుతున్న పారిశుద్ధ్య మరియు డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా, పారిశుద్ధ్య పనులు నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అని ఈ సందర్బంగా తెలిపారు . బస్తీల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని ప్రజలకు భరోసా ఇచ్చారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజల తోడ్పాటు ఎంతో అవసరం

## మక్తగూడ సర్పంచ్ బొకుల శ్రీరాములు



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, షాద్నగర్ :** గ్రామాల అభివృద్ధికి గ్రామ ప్రజల తోడ్పాటు ఎంతో అవసరమని కొత్తూరు మండలం మక్తగూడ గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ బొకుల శ్రీరాములు అన్నారు.నేడు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొకుల శ్రీరాములు మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీరు, విద్యా, వైద్యం, మరియు పారిశుధ్యం లాంటి పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఓ విజయలక్ష్మి హాజరయ్యారు. మరియు ఉప సర్పంచ్ రాములు గౌడ్ మెంబర్లు బోకుల రాజు,కృష్ణ,చందర్ నాయక్, కట్న యశోద, రజిత, లావణ్య, బీటెక్ రాందాస్, మరియు పంచాయతీ కార్యదర్శి రవనీల మరియు తదితరుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానూర్ మండలంలో మూడు ప్రీ-ప్రైమరీ కేంద్రాలకు ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, నారాయణఖేడ్ :** మానూర్ మండలంలో కొత్తగా మంజూరైన ఎంపీపీఎస్ బోరంచ, ఎంపీపీఎస్ షేలిగిరా, ఎంపీయూపీఎస్ అతిమ్యాల పాఠశాలల ప్రీ-ప్రైమరీ తరగతుల కోసం ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్ షేట్కార్ తెలిపారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. గ్రామం,పరిధిలోని స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనుండగా, అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. ఎంపికైన ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల ప్రక్రియలు జూన్ 9 నుంచి జూన్ 16 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఎంఈఓ కార్యాలయంలో పూర్తి వివరాలు తెలుసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని రాజశేఖర్ షేట్కార్ సూచించారు.

# కొంపల్లిలో ఘనంగా చెర్రీ కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభం

## ప్రారంభించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**జూన్ 08, కొంపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల లక్ష్యంగా పని చేయాలనీ మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం రోజున కొంపల్లిలో నూతనంగా నిర్మించిన చెర్రీ కిడ్స్ ప్రీస్కూల్ ను ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన మరియు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు విద్యాతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని,ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని మొన్న వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నిరూపించరాని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఈ పాఠశాలకు అవసరమైన అదనపు తరగతి గదులు, మౌలిక వసతులు కల్పించడానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెడ్ సరితారావు,జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి,కొంపల్లి దూలపల్లి డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో విశేష కృషి.. ఎస్సై వెంకన్నకు ఎస్పీ రివార్డు



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్సై బానోతు వెంకన్నకు జిల్లా పోలీసు శాఖ నుంచి సోమవారం ప్రశంసా రివార్డు లభించింది. తన పరిధిలో జరిగిన గొలుసు చోరీలు, ఆస్తి దొంగతనాల కేసులను వేగంగా ఛేదించడంతో పాటు నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినందుకు జిల్లా ఎస్పీ శబరిష్ ఆయనను అభినందించి రివార్డు అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు ఎస్సై వెంకన్న చేపట్టిన చర్యలు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వల్లే ఈ గుర్తింపు దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అంకితభావంతో పనిచేసే పోలీసు సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని, వారి సేవలను గుర్తించి తగిన గుర్తింపు అందజేస్తామని పేర్కొన్నారు. ఎస్సై వెంకన్నకు లభించిన ఈ రివార్డు నర్సింహులపేట పోలీస్ స్టేషన్ సిబ్బందికి గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సహచర అధికారులు, సిబ్బంది ఆకాంక్షించారు.

# టీ.జీ.ఎస్ ఆర్టిసి మేడ్చల్ డిపో గోవా యాత్రపై అభినందనలు

## టీ.జీ.ఎస్ ఆర్టిసి మేడ్చల్ డిపో ఆధ్వర్యంలో యాత్ర ఏర్పాట్లు





**మేడ్చల్ టౌన్, జూన్ 08, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి** టీ.జీ.ఎస్ ఆర్టిసి మేడ్చల్ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన గోవా యాత్ర మేడ్చల్ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులందరితో కలిసి 5 నుండి 6 రోజుల యాత్రలో పాల్గొని ఎంతో ఆనందంగా గడిప వచ్చని కేవలం రూ. 5000/- ఖర్చుతో గోవా, గోకర్ణ, మురుడేశ్వర్, ఉడిపి, కుక్కే సుబ్రహ్మణ్య, ధర్మస్థల వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు మరియు పర్యాటక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించడం అభినందనీయమని ఈ అద్భుతమైన యాత్రను విజయవంతంగా నిర్వహించిన మేడ్చల్ డిపో మేనేజర్ పరిమళకి మరియు అసిస్టెంట్ మేనేజర్ రామారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు యాత్ర పూర్తి చేసుకున్న ప్రయాణికులు.ఇలాంటి మరెన్నో కొత్త పర్యాటక మరియు ఆధ్యాత్మిక యాత్రలను భవిష్యత్తులో కూడా ప్రవేశపెట్టి ప్రజలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని మేడ్చల్ డిపో యాజమాన్యాన్ని పలువురు ప్రయాణికులు కోరుకుంటున్నారు.




# రైతులకు నాణ్యమైన పురుగుమందులే అందాలి

## అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు అవసరం.

## కౌన్సిలర్ సువర్ణ హరికృష్ణ



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** వానాకాలం ప్రారంభమై రైతులు సాగు పనుల్లో నిమగ్నమవుతున్న నేపథ్యంలో నాణ్యమైన ఎరువులు, పురుగుమందుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ సోమవారం మీడియా సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయాలని, నకిలీ మందుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతుల కష్టాన్ని దోపిడీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఇప్పటికే అధికారులను ఆదేశించారని తెలిపారు. మండల పరిధిలోని పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు తరచూ తనిఖీ చేసి నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతును మోసం చేయడం అంటే సమాజాన్నే మోసం చేసినట్లేనని ఆమె పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు అధికారులు, పురుగుమందుల దుకాణ యజమానులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అధిక ధరలకు ఎరువులు లేదా పురుగుమందులు విక్రయించినా, నకిలీ ఉత్పత్తులపై అనుమానం ఉన్నా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. డోర్నకల్ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సువర్ణ హరికృష్ణ తెలిపారు.

# మీరు కోరిన విధంగా సర్పంచ్ ప్రస్తావనను ప్రముఖంగా ఉంచి ఇలా మార్చవచ్చు

## జోగ్యతండ గ్రామసభలో అభివృద్ధి కార్యాచరణపై విస్తృత చర్చ



**హైదరాబాద్ పల్స్, జూన్ 08, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని జోగ్యతండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ డాక్టర్ చందవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం సాధారణ గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత, పారిశుధ్యం, వ్యవసాయం, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ తదితర అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు పలు సూచనలు చేస్తూ, అన్ని గ్రామ కమిటీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జోగ్యతండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధుల నివారణ, గ్రామ పరిశుభ్రత, రైతులకు అవసరమైన సూచనలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, పోలీసు శాఖ ప్రతినిధులు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ డాక్టర్ చందవత్ రమేష్ నాయక్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్ పల్స్

# జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**రాజీ పడదగిన అన్ని కేసుల్లో కక్షిదారులు పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని, జీవితాలను ఇబ్బందులకు గురిచేయకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో నమోదైన చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసుల్లో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు.



**రాజీ పడదగిన కేసులు:** క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుళ్ల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి, అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన, సులభమైన మరియు సామరస్యపూర్వక పరిష్కారం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.

# నెహ్రూ రికార్డు బద్దలు కాబోయే వేళ.. మోదీ అప్రతిహత ప్రస్థానం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, సెంట్రల్ బ్యూరో :** క్షేత్రస్థాయి రాజకీయాల నుంచి దేశ అత్యున్నత పీఠం వరకు సాగిన ఆ ప్రస్థానం.. ఇప్పుడు నవ భారత రాజకీయ చరిత్రలోనే కనీవినీ ఎరుగని సరికొత్త మైలురాయిని తాకబోతోంది. భారతదేశ భాగ్యవిధాతగా, అప్రతిహత ప్రజాదరణతో దూసుకుపోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో చారిత్రాత్మక రికార్డును తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమయ్యారు. రాబోయే జూన్ 10, 2026 నాటికి ఆయన స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న దశాబ్దాల నాటి రికార్డును చెరిపివేయనున్నారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా పదవిలో కొనసాగిన 'ఎన్నికైన' ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్ర పుటల్లో అగ్రభాగాన నిలవబోతున్నారు.

**4,399 రోజుల అప్రతిహత ప్రస్థానం!**

రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం.. జూన్ 10 నాటికి ప్రధాని మోదీ తన పదవీకాలంలో వరుసగా 4,399 రోజులను పూర్తి చేసుకోనున్నారు. ఇప్పటివరకు పండిట్ నెహ్రూ మూడు సార్వత్రిక ఎన్నికల ద్వారా ఎన్నికైన ప్రధానిగా 4,398 రోజుల రికార్డుతో అగ్రస్థానంలో ఉండగా.. ఆ రికార్డును మోదీ ఇప్పుడు అధిగమిస్తున్నారు. 2014 మే 26న దేశ ప్రధానిగా మొదటిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి.. 2019, ఆపై 2024 ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు తిరుగులేని ప్రజాదరణతో కూటమి పీఠాన్ని దక్కించుకుని నిరంతరాయంగా ఈ అత్యున్నత ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ అరుదైన జాబితాలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ (1966 జనవరి 24 – 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు) మూడవ స్థానంలో నిలిచారు.




వంఖ్యమంత్రిగా.. ప్రధానమంత్రిగా..

నరేంద్ర మోదీ సాధించిన ఈ విజయం కేవలం ప్రధాని పదవికే పరిమితం కాలేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 నుంచి 2014 వరకు సుదీర్ఘ కాలం పనిచేసిన అనుభవం, ఆ తర్వాత దేశ ప్రధానిగా చేపట్టిన సంస్కరణలు ఆయనను ప్రపంచ స్థాయి నేతగా నిలబెట్టాయి. ఒక ప్రభుత్వ అధిపతిగా, ప్రధానమంత్రి పదవుల్లో కలిపి మోదీ ఇప్పటివరకు 8,930 రోజులకు పైగా సేవలందించి రికార్డు సృష్టించారు. 1947 నుంచి 1964 వరకు ప్రధానిగా చేసిన పండిట్ నెహ్రూ మొత్తం (తాత్కాలిక కాలంతో కలిపి) 6,130 రోజులు మాత్రమే పదవిలో ఉన్నారు. సీఎం హోదాలో పనిచేయని నెహ్రూకు భిన్నంగా, మోదీ రెండు దశాబ్దాలకు పైగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ రికార్డులు తిరగరాస్తున్నారు.

**రికార్డుల రారాజు 'మోదీ'**

దేశవ్యాప్తంగా అభివృద్ధి–సుపరిపాలన అనే నినాదంతో దూసుకుపోతున్న నరేంద్ర మోదీ, ఈ ఏడాది మార్చిలోనే భారతదేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును కూడా అధిగమించి టాప్‌లోకి దూసుకెళ్లారు. దేశ సరిహద్దుల రక్షణ నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు, ఆర్థిక సంస్కరణల నుంచి ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతిని పెంచడం వరకు మోదీ చూపిన చొరవ అసాధారణం. జూన్ 10న నమోదు కాబోయే ఈ సరికొత్త మైలురాయి కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు.. మోదీపై దేశ ప్రజలు ఉంచిన అచంచలమైన నమ్మకానికి, ఆయన తిరుగులేని నాయకత్వానికి దక్కిన చారిత్రాత్మక నిదర్శనం అని రాజకీయ వర్గాలు కొనియాడుతున్నాయి.

# భారత్-నేపాల్ సరిహద్దుల్లో బెంగాల్ 'పుష్పరాజ్' ను అరెస్ట్ చేసిన పోలీసులు


**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'నేను పుష్ప.. తగ్గేదేలే' అంటూ నిన్నటిదాకా డైలాగులు చెప్పి అందరి దృష్టిని ఆకర్షించిన తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఫాల్టా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన జహంగీర్ ఖాన్ అరెస్టయ్యారు. భారత్–నేపాల్ సరిహద్దుల్లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలపై ఖాన్‌ను అరెస్ట్ చేశారు.కాగా, మే 4వ తేదీన వెలువడిన ఫలితాల్లో బెంగాల్‌లో బీజేపీ ఏకంగా 207 స్థానాలు గెలుచుకుని, సువేందు అధికారి ఆధ్వర్యంలో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఫాల్టాలో ఈవీఎంల ట్యాంపరింగ్, సౌత్ 24 పరగణాస్ నియోజకవర్గంలోని ఈవీఎంలపై బీజేపీ అభ్యర్థుల పేర్లు కనపడకుండా బటన్లపై వైట్ టేప్ వేయడంతో పాటు ఓటర్లను బెదిరించినట్లు ఖాన్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు నిజమని తేలడంతో ఈసీ ఆయా నియోజకవర్గాల్లో రీపోలింగ్ నిర్వహించింది. ఈ క్రమంలో యూపీ కేడర్‌కు చెందిన 'ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్' ఐపీఎస్ అధికారి అజయ్ పాల్ శర్మ (సింగం ఇమేజ్ ఉన్న ఆఫీసర్) అక్కడ స్పెషల్ అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. ఫాల్టా ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారికి శర్మ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. దీనికి కౌంటర్‌గా జహంగీర్ ఖాన్... టాలీవుడ్ హిట్ సినిమా 'పుష్ప' డైలాగులను వాడుతూ.. ఆయన సింగం అయితే, నేను ఇక్కడి పుష్పరాజ్‌ను. తగ్గేదేలేదంటూ సవాల్ విసిరారు. మే 21 జరిగిన రీపోలింగ్‌లో ఆయన ఎన్నికల బరిలో నిలిచారు.అయితే, పోలింగ్‌కు రెండు రోజుల ముందు అనూహ్యంగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇక ఓటర్లను బెదిరించడం, ఈవీఎంల ట్యాంపరింగ్‌ల ఆరోపణల నేపథ్యంలో ఖాన్‌పై ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఆయా కేసుల్లో కలకత్తా హైకోర్టు ఖాన్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వడంతో అరెస్ట్ చేయలేదు. పుష్ప అరెస్టుపై గతంలో మంజూరు చేసిన ఉత్తర్వులను కోర్టు ఉపసంహరించుకోవడంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఖాన్‌ను తాజాగా అరెస్ట్ చేశారు



# ఉద్యమకారులకు కమిటీల పేరుతో అన్యాయం చేస్తే సహించేది లేదు....

**టి.యు.జె.ఎస్.సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** టి.యు.జె.ఎస్.సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ విలేకరులతో సోమవారం రోజున మాట్లాడారు... ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 679 జిఓ తో ఏర్పాటైన కేకే కమిటీ కొలమానం, కాలమానం లేని విధంగా కాలయాపన కమిటీలా మారకూడదని కొద్ది మందికే ఏవో కొన్ని తాయిలాలు ఇచ్చి చేతులు దులుపుకుందామని ప్రయత్నం చేస్తున్నదని ఒకవేళ అదే విధంగా చేస్తే అందుకు ఉద్యమ కారులు ససేమిరా ఒప్పుకోరు అని అన్నారు. ఉద్యమకారుల డిమాండ్లు 100 రోజుల్లో పరిష్కరించలేకపోతే మా రూట్ మ్యాప్ మాకు ఉన్నదని మరో పోరాటానికి ఉద్యమకారులము సన్నద్ధం అవుతున్నామని హెచ్చరించారు. ఉద్యమకారుల కమిటీలో ఉద్యమ సంఘాలకు అవకాశం ఇవ్వాలని, మహిళా, విద్యార్థి నాయకులకు అవకాశం కల్పించాలన్నారు. ఇందులో కచ్చితంగా చనిపోయిన వారి కుటుంబాలకు జైలు జీవితం గడిపిన వారి కుటుంబాలకు వికలాంగులైన వారికి మరియు ఎఫ్ఐఆర్ బైండవర్ కేసులు ఉన్న వారిని పేపర్ కటింగ్ లు ఉన్నవారిని ఉద్యమాన్ని వెనుక ఉండి నడిపించిన వారికి మొదలైన వారందరికీ కచ్చితంగా సుమారు 70,000 మందికి అన్ని సదుపాయాలు కేటాయించాలని మాట్లాడారు. 250 గజల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్,100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం, 50 లక్షల సామాన్య ప్రమాద బీమా, కోటి రూపాయల రుణం, గుర్తింపు కార్డులు 100 రోజుల్లో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని ఎంపీడీవో కు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అబ్బురి శ్రీనివాస్ ను బదిలీ చేయాలని సర్పంచ్ ఎల్లయ్య ఎంపీడీవో నాగవేణి కి వినతిపత్రం అందజేసి సోమవారం కోరారు. గ్రామ పంచాయతి యొక్క నిధులు దుర్వినియోగం చేశాడని, ప్రత్యేక అధికారి పాలన సమయంలో చేసినటువంటి పనులు, వసూలు చేసిన పన్నులు ఎస్.టి.ఓలో జమ చేసినటువంటి లెక్కలు చూపించకుండ గత 6 నెలలు నుండి ఇబ్బందికి గురిచేస్తున్నడని తెలిపారు. సరైన సమయ పాలన పాటిచకుండ గ్రామ ప్రజలను అసౌకర్యనికి గురిచేస్తున్నడని, బదిలీ చేసి మరొక నూతన కార్యదర్శిని నియమించి, పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేసినటువంటి గ్రామ నిధులను రికవరీ చేయాలని కోరారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన బొట్ల రాజేశ్వర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు 2026 సంవత్సరానికి ఎంపికయ్యారు. అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన హైదరాబాదులో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును బొట్ల రాజేశ్వర్ కు అందజేయనున్నట్లు చెప్పారు

## వేగంగా ధాన్యాన్ని కొనుగోలు చేసిన తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు సన్మానం...

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపిన ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**

రాజపేట మండలం బసంతాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతుల ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసినందుకు సహకరించిన తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు సోమవారం ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించి రైతుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నూతనంగా ఏర్పడిన ఐకెపి సెంటర్ లో 12000 బస్తాలను రైతులు విక్రయించారని గ్రామంలో సెంటర్ ఏర్పాటు సంతోషకరమని సర్పంచ్ మెండు రత్నమాల అన్నారు. తహసిల్దార్ ఏబీఎన్ ల సహకారంతో బసంతాపురం, కాల్వపల్లి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బసంతపురం సర్పంచ్ మేండు రత్నమాల, ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు, వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ, కవిత, వడ్లకొండ రాములమ్మ, వడ్లకొండ సురేష్, మాధవి, ములకలపల్లి రమేష్, వివోఏ మెండు పల్లవి, మెండు అనూష, సెంటర్ ఇన్చార్జ్ గంధమల్ల బాలకృష్ణ గౌడ్, మెండు ప్రశాంత్ రెడ్డి, మెండు మనిష్ రెడ్డి, గుల్లపల్లి అజయ్, మెండు సాయికుమార్ రెడ్డి, వడ్లకొండ మహేష్ లు పాల్గొని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి, ఎమ్మార్వో, ఏపీఎం లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట.. ఆ నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా మారబోతుంది. యాదగిరిగుట్టను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం" కింద దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో కూడిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది.

**యాదాద్రికి లక్షలాది మంది భక్తుల రాక**

కేంద్రం నుంచి వచ్చే ఈ ప్రత్యేక నిధులతో యాదాద్రి క్షేత్రానికి సరికొత్త మహార్దశ పట్టనుంది. యాదాద్రి ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తయిన తర్వాత క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా వీకెండ్స్, పండుగ రోజుల్లో లక్షలాది మంది తరలివస్తున్నారు. అయితే, ఈ స్థాయి రద్దీకి తగినట్లుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతి గృహాలు, రవాణా సౌకర్యాలు, కాటేజీలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు.

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాలను ఇస్తున్న కేంద్రం**

గతంలో నిధుల కొరత కారణంగా కేవలం ఆలయ నిర్మాణం, ల్యాండ్‌స్కేప్ గార్డెన్లు, ప్రధాన రహదారులకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టను సందర్శించి, భక్తులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాల రూపంలో ఈ మూలధన పెట్టుబడి సహాయాన్ని అందిస్తోంది.



**యాదగిరిగుట్టలో అభివృద్ధి చేసే పనుల ప్రతిపాదనలు ఇవే**

ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యాదగిరిగుట్టతో పాటు బౌద్ధ సంస్కృతికి నిలయమైన నాగార్జునసాగర్ 'బుద్ధవనం', అడ్వెంచర్ టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న వికారాబాద్ 'అనంతగిరి కొండలను' కూడా ఈ పథకం కింద అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత రూ.500 కోట్ల నిధులతో యాదగిరిగుట్టలో కొండ చుట్టూ ఆధునిక రింగ్ రోడ్ల నిర్మాణం మరియు విశాలమైన మల్టీ-లెవెల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

**ప్రపంచ ఆధ్యాత్మిక పటంలో ప్రత్యేక గుర్తింపు కోసం ప్రభుత్వ నిర్ణయం**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొండపైకి వెళ్లే భక్తుల కోసం ఎలక్ట్రిక్ వాహనాల సేవలను విస్తరించాల్సి ఉంది. అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా డిజిటల్ గైడెన్స్ వ్యవస్థలు, అత్యాధునిక పర్యాటక సమాచార కేంద్రాల స్థాపన చేయాల్సి ఉంది. దేశ, విదేశీ భక్తుల సౌకర్యార్థం ఫైవ్ స్టార్ రేటింగ్ వసతులతో కూడిన కాటేజీలు, భారీ కన్వెన్షన్ సెంటర్లు మరియు మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్ల నిర్మాణం చేయాల్సి ఉంది. యాదగిరిగుట్ట, ఈ నూతన అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రపంచ ఆధ్యాత్మిక పటంలో ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకోనుంది.

# పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక లో ఎల్.పి.జి సిలిండర్ ధరలు తెలిస్తే షాక్ అవుతారు..?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08 :**
భారత్ లో ఎల్పీజీ సిలిండర్ ధరలను శనివారం అర్ధరాత్రి నుంచి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో సిలిండర్ పై రూ. 29 మేర ధర పెంపుదల నమోదైంది. గత మూడు నెలల వ్యవధిలో సిలిండర్ ధరలు పెరగడం ఇది రెండోసారి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఈ ధరల సవరణ అనివార్యమని ప్రభుత్వం వెల్లడించింది. పొరుగు దేశాలతో పోల్చినప్పుడు.. భారత్ లో ఎల్పీజీ ధరలు ఇప్పటికీ తక్కువగానే ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.పాకిస్థాన్‌లో సిలిండర్ ధర రూ. 1,046 ఉండగా, నేపాల్ లో అయితే రూ. 1,207, బంగ్లాదేశ్ లో రూ. 1,225, శ్రీలంకలో రూ. 1,241గా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికాలో రూ. 1,755, ఆస్ట్రేలియాలో రూ. 1,765, కెనడాలో ఏకంగా రూ. 2,411 చొప్పున ధరలు నమోదవుతున్నాయి. తాజా పెంపుతో రాజధాని ఢిల్లీలో 14.2 కేజీల దేశీయ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 913 నుంచి రూ. 942కి చేరింది. అయితే, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే వెసులుబాటు కొనసాగుతుంది.వీరికి ప్రతి రీఫిల్ పైన రూ. 300 సబ్సిడీ వర్తిస్తుంది, దీనివల్ల వారికి సిలిండర్ ధర రూ. 642కే లభిస్తుంది. కాగా, ఈ సబ్సిడీ ప్రయోజనం ఏడాదికి మొదటి నాలుగు రీఫిల్స్‌కు మాత్రమే పరిమితం చేయబడింది. ఈ ఏడాది మార్చి 7న సిలిండర్ ధరను రూ. 60 మేర పెంచిన విషయం తెలిసిందే. ఇప్పుడు పెంచిన రూ. 29 కలిపి, గత మూడు నెలల్లో మొత్తం రూ. 89 భారం పడింది. తాజా సవరణకు ముందు, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు ప్రతి సిలిండర్ విక్రయంపై సుమారు రూ. 703 వరకు నష్టపోతున్నాయని అంచనా వేశారు.పశ్చిమాసియాలో ఫిబ్రవరి చివరలో యుద్ధం మొదలైన తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన సరఫరా వ్యవస్థ దెబ్బతింది. ఈ ప్రభావంతో గ్లోబల్ బెంచ్‌మార్క్ అయిన సౌదీ కాంట్రాక్ట్ ధర దాదాపు 46 శాతం పెరిగింది. దీనివల్ల దేశీయ ఎల్పీజీ సరఫరా వ్యయం సిలిండర్‌కు రూ. 1,600 దాటిందని.. దీనిని భరించలేక ధరలు పెంచాల్సి వచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి, దేశీయ ఎల్పీజీ




అమ్మకాలపై చమురు సంస్థలకు జరిగిన మొత్తం నష్టాలు దాదాపు రూ. 60,000 కోట్లకు చేరుకున్నాయి.ఇది అంతకుముందు ఏడాది రూ. 41,338 కోట్లుగా ఉంది. ఈ నష్టాలను కొంతవరకు భర్తీ చేసేందుకు కేంద్ర కేబినెట్ రూ. 30,000 కోట్ల పరిహారాన్ని ఆమోదించింది. అంతర్జాతీయ ఇంధన ధరల అస్థిరత నుంచి సామాన్య గృహస్థులను రక్షిస్తూనే, దేశవ్యాప్త సరఫరా గొలుసును కొనసాగించడం ఈ నిర్ణయ ఉద్దేశమని అధికార వర్గాలు తెలిపాయి.

# హిట్లర్ లాగే రేవంత్ ప్రభుత్వానికి మరణం తప్పదు : ఎన్. రామచందర్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, తెలంగాణ బ్యూరో:** హిట్లర్ లాగే రేవంత్ ప్రభుత్వానికి మరణం తప్పదు అని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు హెచ్చరించారు. హిట్లర్ మార్గంలో నడిచేవాడు.. హిట్లర్ లాగే మరణిస్తాడు అని ఆయన పేర్కొన్నారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో రామచందర్ రావు సోమవారం మీడియాతో మాట్లాడారు.లిసీఎం రేవంత్ రెడ్డి మళ్లీ అబద్ధాలు చెప్పారు..లి ముఖ్యమంత్రి అని ఆయన మరిచిపోతున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పడమనేది ప్రజలను అవమానపరిచినట్టే. బీజేపీ దేశమంతా వ్యాపిస్తుందని చెప్పి.. రేవంత్ రెడ్డి బీజేపీ మీద ద్వేషం, కోపం పెంచుకుంటున్నారు. జీడీపీలో దేశం ముందుకు పోతుందని ప్రపంచమంతా గుర్తించింది. దీన్ని కూడా కాంగ్రెస్ పార్టీ సహించలేకపోతుంది. దేశాన్ని ఉత్తరాది, దక్షిణాదిగా విభజించే విధంగా రేవంత్ ప్రయత్నిస్తున్నారని రామచందర్ రావు మండిపడ్డారు.

**కాంగ్రెస్ పార్టీ మనస్తత్వమే హిట్లర్ మనస్తత్వం..**

హైడ్రాను హిట్లర్ నుంచి తీసుకున్నారట. హిట్లర్ ప్రపంచం మొత్తంలో ఒక యుద్ధానికి కారణమైన వ్యక్తి. ఆయన చనిపోతే ప్రపంచమంతా సంతోషపడ్డారు. ఏ హిట్లర్ అయితే ప్రపంచాన్ని నాశనం చేశారో.. అలాంటి వ్యక్తి నుంచి హైడ్రాను తీసుకున్నారట. కాంగ్రెస్ పార్టీ మనస్తత్వమే హిట్లర్ మనస్తత్వం. రాజ్యాంగ సంస్థల మీద నమ్మకం లేదు.. రాజ్యాంగం మీద వారికి అసలే నమ్మకం లేదు. అందుకే ఎమర్జెన్సీ విధించారు. ఎమర్జెన్సీ విధించడమే హిట్లర్ మెంటాల్టీ. ఆ విధంగానే కాంగ్రెస్ పార్టీ ఉంది. మల్లికార్జున్ ఖర్గే ఏఐసీసీ చీఫ్ అయ్యాక కూడా.. రాహుల్, ప్రియాంక గాంధీనే పార్టీని నడుపుతున్నారు.. వారికి రేవంత్ రెడ్డి గులాంగిరి చేస్తున్నారని బీజేపీ చీఫ్ ధ్వజమెత్తారు.



**మరి ఇటాలియన్ గురువుల కాళ్లు మొక్కడం లేదా..?**

నేను ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము కాళ్లు మొక్కాల్నా, వారికి సెల్యూట్ చేయాల్నా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. మరి ఇటాలియన్ గురువుల కాళ్లు మొక్కడం లేదా..? భారతీయుల కాళ్లు మొక్కితే తప్పేంటి..?నువ్వు మోదీ, రాష్ట్రపతిని అవమానపరిచినట్టు కాదా..? కేవలం ఇటాలియన్ కుటుంబానికి సలాం కొట్టడమే నీ ఆలోచన, వారికి బ్యాగులు మోయడమే నీ పని.. ఇటాలియన్ గురువులకు కాళ్లకు మొక్కుతున్నవ్.. భారతీయులకు కాళ్లకు మొక్కితే తప్పేంటి..? మోదీకి, ముర్ముకు నమస్తే పెడితే బాధపడుతున్నావా.. మహిళన అవమానపరిచినట్టు కదా..? కేవలం ఇటాలియన్ కుటుంబానికి సలాం కొట్టడమే నీ ఆలోచన అని రేవంత్‌పై రామచందర్ రావు నిప్పులు చెరిగారు.

# భారత్ పౌరులకు కీలక అడ్వైజరీ... వెంటనే ఇరాన్‌ను వీడండి.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08 :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరుకున్నాయి. ఇరాన్‌తో ఒప్పందానికి చాలా దగ్గరగా ఉన్నామని.. దాడులు చేయొద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంత చెప్పినా ఇజ్రాయెల్ వినడం లేదు. టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ భీకర దాడులు కొనసాగిస్తోంది. సోమవారం ఉదయం టెహ్రాన్‌తోపాటూ పలు ప్రధాన నగరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం బాంబుల వర్షం కురిపించింది. దీంతో ఇరాన్‌లో భారీగా పేలుడు శబ్దాలు వినిపించాయి.ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయ పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. టెహ్రాన్‌కు ఎలాంటి ప్రయాణాలూ చేయొద్దని సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ పౌరులు వెంటనే ఆ దేశాన్ని వీడాలని హెచ్చరించింది. అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా టెహ్రాన్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేసింది.

**టెహ్రాన్ సహా పలు నగరాల్లో పేలుళు ..**

తాజా నివేదికల ప్రకారం.. ఇరాన్ రాజధాని టెహ్రాన్ తో పాటు పలు ప్రధాన నగరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం బాంబుల వర్షం కురిపించింది. ఏప్రిల్ లో కుదిరిన కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన తొలి ప్రత్యక్ష దాడి ఇదే కావడం ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఐడీఎఫ్ దాడులతో టెహ్రాన్, ఇస్ఫహాన్, తబ్రిజ్, కరజ్, కెర్మన్ షా వంటి కీలక నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాన్‌కు చెందిన మిస్సైల్ లాంచ్ సైట్లు, సైనిక స్థావరాలే లక్ష్యంగా తాము దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం




ప్రకటించింది. అంతేకాకుండా మహ్ షహర్ లోని ఒక పెట్రోకెమికల్ ప్లాంట్‌ను కూడా ధ్వంసం చేసింది. ఈ దాడుల నేపథ్యంలో, టెహ్రాన్ ఇమామ్ ఖొమేనీ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూ ఉన్న గగనతలాన్ని ఇరాన్ మూసివేసింది.

# అండర్ గ్రౌండ్ పూడిక తీత, డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన మేయర్ మూడ్ గణేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలుసుకున్న కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను వెంటబెట్టుకుని స్వయంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు. ఆయన సలహాలు, సూచనల మేరకు కార్పొరేషన్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి వర్షపు నీటి తొలగింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే మేయర్ చొరవను గమనించిన స్థానికులు ఆయనను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, బాధ్యతాయుతమైన వ్యవహారశైలిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేయర్ వెంట కార్పొరేటర్స్ బండి నర్సింహా, దావుడ్, దాసరి శ్రీనివాస్, 52 వ డివిజన్ కార్యదర్శి ధనరాజ్, మున్సిపల్ ఏఇ శ్రీకాత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రికుంట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం... మహిళకు తీవ్ర గాయాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్ , జూన్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని మర్రికుంట గ్రామం సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు టీఎన్ 42 ఏఎల్ 7049 నంబర్ గల లారీ స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల్లో ఒకరైన పొడియం శ్రీవల్లి తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఆమె పాల్వంచ మండలం పాత సూరారం గ్రామానికి చెందినవారని తెలిసింది. క్షతగాత్రురాలిని స్థానికులు హుటాహుటిన భద్రాచలంలోని మోహనరావు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన మరో మహిళ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# కొంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్ అవగాహన సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నందనం దివాకర్**

**పాల్గొన్న కొంపల్లి డివిజన్ అధ్యక్షులు,బీజేపీ పెద్దబుద్ధుల సతీష్ సాగర్**



**కొంపల్లి, జూన్ 08, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ సూచన మేరకు సాయంత్రం కొంపల్లి డివిజన్ అధ్యక్షులు, బీజేపీ పెద్దబుద్ధుల సతీష్ సాగర్ బాధ్యతలో, సోమవారం రోజున సాయంత్రం కొంపల్లిలో డివిజన్ స్థాయి ఎస్.ఐ.ఆర్ 2026 (ప్రత్యేక సమగ్ర సవరణ) అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడ్చల్ అర్బన్ జిల్లా ఎస్.ఐ.ఆర్ ప్రభారి నందనం దివాకర్ మరియు బూత్ లెవెల్ ఏజెంట్ 1 శివాజీ రాజు మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ యొక్క ప్రాముఖ్యత, కార్యక్రమంలో బాధ్యతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి,మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు, జిల్లా నాయకులు అశోక్, శంకర్ నాయక్, కొంపల్లి మరియు దూలపల్లి నాయకులు చక్రధర్, నరసింహ, మాధురి, దుర్గా, ప్రకాష్ రావు, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, మధు, నర్సింగ్ రావు, శ్రీకాంత్, మహేందర్ సాగర్, కుమార్, లత మహేశ్వరి, రంగారెడ్డి, శేఖర్, తిరుపతి, సందీప్, అశ్విన్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం అధ్యక్షులుగా గుల్లెన ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామ కురుమ సంఘం అధ్యక్షులుగా గుల్లెన ఐలయ్యను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వస్పరి మహేష్ పాలవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుల్లెన ఐలయ్య మాట్లాడుతూ... కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

# మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### ఇందిరా శక్తి చీరల పంపిణీ చేసిన ఎంపి సురేష్ శెట్కార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, జహీరాబాద్ :** మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా శక్తి చీరలు పంపిణీ చేస్తోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని ఎస్వి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ యూనూస్ తో కలిసి మెప్మా, డిఆర్డీఏ పొదుపు సంఘాల మహిళలకు ఎంపీ చీరలు పంపిణీ చేశారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీఠం వేస్తూ కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తోందని గుర్తు చేశారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఆడిపాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రభాకర్, వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, సిడిసి, ఆత్మ, కేతకీ ఆలయ చైర్మన్లు ముభిన్, రామలింగారెడ్డి, శేఖర్, కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి పద్మజ తీరుపై రైతుల ఆగ్రహం.....

**విధులకు, బాధ్యతలకు డుమ్మా పై తీవ్ర విమర్శలు.....**

**గ్రామ సభలకు, కొనుగోలు కేంద్రాలకు రాని ఏవో పై చర్యకు డిమాండ్....**




రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ విధులకు బాధ్యతలకు డుమ్మకొడుతూ, 99 రోజుల ప్రణాళిక, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన, రెండు మినహా మిగతా గ్రామ సభల్లో పాల్గొనకపోవడం లాంటి బాధ్యతారాహిత్యశీగా వ్యవహరిస్తూ కానరాకుండా పోయిన ఏవో పై వెంటనే స్పందించి సస్పెండ్ చేయాలని రైతులకు మండల ప్రజలకు న్యాయం చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజు రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో రైతులు, ప్రజలు ఏవో పద్మజ తీరుపై విధుల పట్ల నిర్లక్ష్యం వివరిస్తూ నష్ట పెడుతున్న విధానాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజపేటకు రాకుండా, ముఖ్యమైన కార్యక్రమాలలో పాల్గొనకుండా, రైతులకు అందుబాటులో ఉండకుండా కార్యాలయానికి ఎప్పుడు వెళ్లినా తాళం వేసి ఉండడంతో రైతులు ఆగ్రహించారు. రైతులకు సలహాలు సూచనలు ఇవ్వకుండా ప్రభుత్వం నుంచి వస్తున్న సదుపాయాలని వివరించకుండా ఏవో వ్యవహరించడం పట్ల రైతులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ పల్స్

# తెలంగాణను తాకిన రుతుపవనాలు. ఒక్కసారిగా మారిన క్లైమేట్!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, తెలంగాణ బ్యూరో:**
ఎండల తీవ్రతతో నిప్పుల కుంపటిలా మారిన తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ అత్యంత చల్లని కబురు చెప్పింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణలోకి కూడా అధికారికంగా ప్రవేశించాయి. ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లో పూర్తిగా విస్తరించిన ఈ రుతుపవనాలు..వేగంగా కదులుతూ ఏపీ, మహారాష్ట్రల్లోని దాదాపు 30 శాతం ప్రాంతాన్ని ముంచెత్తాయి. ఈ రోజు పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లోకి ఇవి మరింతగా విస్తరించినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 8వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి పయనం ఖగోళ అక్షాంశాల వెంబడి అత్యంత క్రియాశీలంగా సాగుతోంది. ఈ రుతుపవన రేఖ ప్రస్తుతం హర్నాయ్, సోలాపూర్, కలబురగి, నంద్యాల, చెన్నై మీదుగా బంగాళాఖాతం, కైలాషహర్, లాండింగ్, ఉత్తర లఖింపూర్ గుండా దేశంలోని ఇతర ఈశాన్య ప్రాంతాలకు విస్తరించింది.రుతుపవనాల కదలికలు అత్యంత వేగంగా, బలంగా ఉండటంతో రాబోయే రెండు మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలతో పాటు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని మిగిలిన అన్ని ప్రాంతాలకు ఇవి పూర్తిగా విస్తరించనున్నాయి. అలాగే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోని కొన్ని ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా మారాయి.ప్రస్తుతం రుతుపవనాల విస్తరణకు తోడుగా వాతావరణంలో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. తూర్పు ఉత్తర ప్రదేశ్, దాని పొరుగు ప్రాంతాల నుంచి ఉత్తర కోస్తాంధ్ర, యానాం మీదుగా.. ఈశాన్య మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఒక బలమైన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఏర్పడిన ద్రోణి సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీనికి తోడు, భారత భూభాగంలో సుమారుగా 15ళీ ఉత్తర అక్షాంశం వెంబడి ఉన్న గాలుల కోత ప్రస్తుతం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ. నుంచి 4.5 కి.మీ. ఎత్తులో కేంద్రీకృతమై ఉంది.

**'మృగశిర' జల్లులు.. రైతన్నల్లో హర్షాతిరేకాలు!**

ఈ ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం వల్ల రాబోయే 48 నుంచి 72 గంటల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు మరియు బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న సామాన్య ప్రజలకు ఈ రుతుపవనాల రాక పెద్ద ఊరట.మరోవైపు నేటి నుంచే 'మృగశిర కార్తె' ప్రారంభం కావడం, అదే సమయంలో రుతుపవనాలు రాష్ట్రాలను తాకడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పొలాలను దుక్కి దున్ని, ఏరువాక పనులు ప్రారంభించడానికి ఈ వర్షాలు ఎంతో అనుకూలమని, ఈ ఏడాది సాగు పనులు లాభసాటిగా సాగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాజపేట మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**చట్టాలకు తూట్లు అక్రమంగా మద్యం విక్రయాలు....**

**ఊరూరా కిరాణా దుకాణాల్లోనే మద్యం విక్రయాలు.....**

**యువత భవిష్యత్తుపై మహిళా సంఘాలు ఆందోళన....**

**గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలనతోనే యువత భవిష్యత్తు భద్రం....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, చిన్న చిన్న వ్యాపార కేంద్రాలు బెల్ట్ షాపులుగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా మద్యం దుకాణాలకే అనుమతి ఇచ్చినప్పటికీ, గ్రామాల్లో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులు తెరిచి ఉంచి మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో యువత మద్యానికి బానిసలవుతూ... కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి పనులకు వెళ్లే కార్మికులు సంపాదించిన డబ్బులో అధిక భాగం మద్యానికే ఖర్చు చేయాల్సి వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. యువతను కబళిస్తున్న మద్యం గ్రామాల్లో సులభంగా మద్యం అందుబాటులో ఉండటంతో యువత, విద్యార్థులు సైతం మద్యం వైపు ఆకర్షితులవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో కూడా కొందరు అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న కుటుంబ కలహాలు బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో కుటుంబ కలహాలు, గృహ హింస సంఘటనలు పెరుగుతున్నాయని మహిళలు చెబుతున్నారు. మద్యం సేవించి ఇంటికి వచ్చే భర్తలు భార్యాభర్తల మధ్య గొడవలకు కారణమవుతున్నాయని, పిల్లల చదువులపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సంఘాలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలకు తూట్లు అక్రమంగా మద్యం విక్రయాలు జరపడం చట్టరీత్యా నేరమైనప్పటికీ కొందరు వ్యాపారులు లాభాల కోసం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపులపై అప్పుడప్పుడు దాడులు జరుగుతున్నప్పటికీ, కొద్ది రోజులకే మళ్లీ యథావిధిగా విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల చర్యలు ఎప్పుడు? మండల వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ, పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, యువతను మద్యం వ్యసనం నుంచి కాపాడాలని మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలనతోనే యువత భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, కుటుంబాలు సంతోషంగా జీవించే పరిస్థితులు నెలకొంటాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# నేడు భువనగిరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాక.....


**రూ 14.05 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా మంగళవారం రోజు భువనగిరిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసింది.

**పర్యటనలోని ముఖ్య కార్యక్రమాలు**

టీజీ ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్కిల్ పరిధిలో, భువనగిరి పట్టణంలోని ఓంకార్ థియేటర్ పక్కన రూ 5.83 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో రూ 2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఈ సర్కిల్ కార్యాలయం నుంచే రిమోట్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల సుమారు 1,279 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ అంది లబ్ధి చేకూరుతుంది. భువనగిరి మండలం హనుమపురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా రూ 2.03 కోట్లతో నిర్మించనున్న 'స్టోర్ కాంప్లెక్స్'కు, అలాగే వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో రూ 3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ?ఈ కార్యక్రమాల అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టీజీ ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి సర్కిల్ ఎస్ఈ సురేష్ తెలిపారు.



**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్**

డిప్యూటీ సీఎం పర్యటనను పురస్కరించుకొని సోమవారం భువనగిరిలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పర్యటించి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేష్‌తో మాట్లాడి, కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలు చేపడితే ఊరుకునేది లేదు....!

- వర్షపునీటిని,మురుగు నీరుగా చూపిస్తున్న కక్ష కట్టిన కొన్ని పత్రికలు
- నిధులు లేకున్న సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నాం
- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్
- అన్ని వార్డుల్లో మురుగు నీరు లేకుండ చర్యలు
- రంజాన్,బక్రీద్ పండగకు సమకూరిన చెత్త పూర్తిగా తొలగింపు
- మంచినీటి సమస్య లేకుండ పకడ్బంది ఏర్పాట్లు
- అన్ని వార్డుల్లు నీటి సమస్యకు చెక్








**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08,జహీరాబాద్ :** జహీరాబాద్ నియోజకవర్గంలో గతంలో కోహిర్ మేజర్ గ్రామ పంచాయతీగా ఉండేది ఆ సమయంలో కోహిర్ పట్టణంలో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొనే వారు కాని ఇటీవల నూతనంగా కోహిర్ మున్సిపాలిటీ ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటివరకు మున్సిపాలిటీకి ఎటువంటి నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదు, కోహిర్ మున్సిపాలిటీకి 15,కోట్లు వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేసిన అవి అభివృద్ధికి నోచుకోలేదు, 15కోట్లకు టెండర్లను పిలిచిన ఇప్పటివరకు కావాల్సిన టెండర్లు రాలేదు కాని అభివృద్ధికి నిధులు లేకపోయిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ఎం. అశోక్ తన సొంత నిధులను ఖర్చు చేస్తూ మున్సిపల్ సిబ్బందికి, మున్సిపాలిటీ పనులకు ఖర్చు చేస్తున్నామని అన్నారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ కాని కొన్ని పత్రికలు వర్షపు నీటిని మురుగు నీరుగా చూపించి ప్రతి పక్ష నాయకులతో కలిసి కక్ష సాధింపు చర్యలతో మున్సిపాలిటీ అభివృద్ధికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్న అవేమి పట్టనట్లు కొన్ని పత్రికలు కక్ష సాధింపుతో కోహిర్ మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారని రాబోయే రోజుల్లో కోహిర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని అన్నారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, మున్సిపాలిటీలో 16,వార్డులున్న ప్రతి వార్డును పరిగణంలోనికి తీసుకుని ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరిస్తున్నామని అయిన కక్ష సాధింపు చర్యలు చేపడితే చేసిన అభివృద్ధి పనులు చూపించి జిల్లా కలెక్టర్ కు జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలో ఏదైన సమస్య ఉంటే సంబంధిత అధికారులకు గాని మున్సిపల్ చైర్మన్ అయిన నాకు కాని సమాచారం అందించాలి తప్ప తప్పుడు సమాచారంతో సమస్యలు సృష్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు



# పశ్చిమాసియా యుద్ధం..
# పెరిగిన నిత్యావసర ధరలతో భారతీయుల ఇక్కట్లు

ఇరాన్అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇప్పటికే అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయి. ఇండియాలో వరుసగా ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. అసలు ఎల్పీజీ సిలిండర్లు దొరకడమే కష్టమైపోయింది. ఇదంతా ఇప్పుడు సామాన్యుడిపై పడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. దీనికి పశ్చిమాసియా యుద్ధంతోపాటు అనేక కారణాలున్నాయి.ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఇటీవల ఆర్బీఐ వేసిన అంచనాలు, ఈ ఏడాది సాధారణ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, రూపాయి బలహీనపడటం వంటివి అన్నీ కలిపి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. చమురు ధరలు పెరగడం కారణంగా ముడి సరుకు ధరలు పెరిగి, ఫలితంగా ఆహార తయారీ సంస్థలకు ఉత్పత్తి వ్యయం పెరుగుతోంది. అలాగే, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి. దీనివల్ల కలిగే నష్టాన్ని కంపెనీలు వినియోగదారులపైకి మళ్లిస్తున్నా. ఆహారోత్పత్తులు, నిత్యావసరాల ధరలు పెంచుతున్నాయి. లేదా వస్తువుల పరిమాణం తగ్గిస్తున్నాయి. అన్నిరంగాలపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది.ముఖ్యంగా ముడిసరుకుల ధరలు, రవాణా చార్జీలు పెరగడం సమస్యగా మారింది. ప్యాకేజింగ్ ఖర్చులు కూడా పెరిగాయి. ఇందుకు అవసరమైన ముడిసరుకులైన ప్లాస్టిక్ ర్యాపర్లు, అట్టలు వంటివి, ఇతర ఉత్పత్తులు కూడా విదేశాల నుంచి రావాలి. వీటి ధరలు కూడా పెరుగుతుండటం కంపెనీలకు భారంగా మారింది. విదేశాల నుంచి రావాల్సిన అనేక సరుకుల రవాణా నిలిచిపోవడం పెద్ద సవాలుగా మారింది. వీటన్నింటినీ ముందుగా ఎదుర్కొనేందుకు సిద్ధమైనవి ఎఫ్ఎంసీజీ కంపెనీలే. హిందుస్తాన్ యునీలీవర్, గోద్రేజ్, డాబర్ ఇండియా వంటి కంపెనీలు ఇప్పటికే స్వల్పంగా తమ ఉత్పత్తుల ధరలు పెంచాయి.అలాగే బ్రిటానియా వంటి సంస్థలు తమ ఉత్పత్తుల బరువు, పరిమాణం తగ్గిస్తున్నాయి. రూ.10 నుంచి రూ.20 వరకు ఉండే వస్తువుల ధరలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వీటి ధరలు పెంచడం ఆయా కంపెనీలకు అంత లాభదాయకం కాదు. అందుకే ఉత్పత్తుల బరువు తగ్గించాలని చూస్తున్నాయి. దీన్ని ష్రింక్‌ఫ్లేషన్ అంటారని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ప్రస్తుత సంక్షోభం కారణంగా దేశంలో ఆటోమొబైల్ ఉత్పత్తులైన బైకులు, కార్లపై కూడా పడుతోంది. వాహనాల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. విమానాల ఫ్యుయెల్ ధరలు పెరగడంతో చాలా సంస్థలు విమాన సర్వీసుల్ని నిలిపివేశాయి.ఇదే సమయంలో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. సిబ్బందికి అనవసర ప్రయాణాల్ని నిలిపివేసింది.అలాగే, మార్కెటింగ్, అడ్వర్‌టైజింగ్ ఖర్చుల్ని కూడా కంపెనీలు తగ్గించుకుంటున్నాయి. కంపెనీలు పెరిగిన ఈ ఖర్చుల్ని తమ వినియోగదారులపైకి మళ్లిస్తున్నాయి. దీంతో సామాన్యుడు ఇబ్బందిపడుతున్నాడు.



# ఒడిదుడుకుల్లోనే పయనం!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం కూడా ఒడిదుడుకుల్లోనే పయనించవచ్చు. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టకపోవడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది. దీనికితోడు వర్షాభావ పరిస్థితులు, ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ 1.1 శాతం తగ్గి 6.6 శాతానికే పరిమితం కావచ్చున్న రిజర్వ్ బ్యాంక్ అంచనాలు కొనుగోళ్లను ఆటంకపర్చే వీలున్నది. అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 532.40 పాయింట్లు లేదా 0.71 శాతం కోల్పోయి 74,243.34 దగ్గర ఆగింది. నిఫ్టీ 181.05 పాయింట్లు లేదా 0.76 శాతం పడిపోయి 23,366.70 వద్ద నిలిచింది.ఈ క్రమంలో ఈ వారంలోనూ మదుపర్లు అమ్మకాలకు పెద్దపీట వేయవచ్చున్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే గత శుక్రవారం ఆర్బీఐ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడం, విదేశీ పెట్టుబడులకు ఊతమిచ్చే నిర్ణయాలు రావడం, గత ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ 7.7 శాతానికి పెరుగడం వంటివి పెట్టుబడులకు దోహదం చేయవచ్చున్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో రూపీ పెరిగితే.. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కాగా, పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితులు దిగజారిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి.ఇది చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడికి దారితీయగలదు. అయితే అమెరికా-ఇరాన్ మధ్య శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లకు ఉత్సాహమే. తగ్గే ముడి చమురు ధరలు కలిసొస్తాయి. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,000 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,600-23,800 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చనీ చెప్తున్నారు.




గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# అన్ని శాఖల అధికారులున్న అభివృద్ధికి ఆమడ దూరంలో బొందుగుల గ్రామం

**పంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో సమస్యలు**

**పరిస్థితి ఇలాగే ఉంటే సభలను అడ్డుకుంటామన్న ప్రజలు....**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామంలో సోమవారం రోజు జరిగిన గ్రామసభలో ప్రజలు తమ అవేదన వెలగక్కారు. అన్ని శాఖల అధికారులు బొందుగుల గ్రామం పై పగబట్టారని గ్రామాన్ని వెలివేశారని దీంతో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. దీనికి తోడు పంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి వద్దంటూ ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. యువత పక్కదారి పట్టకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు. పాఠశాల ఆవరణలో తాగిపడేసిన పగిలిన బాటిళ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఎంఓ పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ... విద్యాభివృద్ధి కోసం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆవుల కిషన్, ఎంఈఓ చందా రమేష్, హౌసింగ్ ఏఈ వివేకానంద, వైద్యశాఖ నుండి బిక్కు నాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. చివరగా ఎంపీఓ ఆవుల కేషన్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌ను దెబ్బతీసిన ఇండియన్ స్పిన్నర్లు..
# ఇన్నింగ్స్ 300 రన్స్ తేడాతో భారీ విజయం




న్యూ చండీఘడ్: భారత్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆఫ్ఘనిస్తాన్ చిత్తుగా ఓడింది. న్యూ చండీఘడ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 300 రన్స్ తేడాతో భారత్ భారీ విక్టరీ సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 112 పరుగులకే ఆలౌటైంది. ఇవాళ మూడవ రోజు 14 వికెట్లు పడ్డాయి. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 564 రన్స్ చేయగా, ఆఫ్ఘనిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 152 రన్స్‌కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత స్పిన్నర్ మానవ్ సుతార్ ఆరు వికెట్లు తీసి ఆఫ్ఘన్ బ్యాటర్లను దెబ్బతీశాడు.అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఫాలోఆన్ ఆడిన ఆఫ్ఘనీలు మరీ దారుణంగా చేతులెత్తేశారు. టాపార్డర్ బ్యాటర్ల దాదాపు విఫలం అయ్యారు. ఓపెనర్ అటల్ 42, గుర్బాజ్ 24 రన్స్ చేశారు. 412 పరుగులు వెనకబడి ఫాలోఆన్ ఆడిన ఆఫ్ఘనిస్తాన్ ఎక్కడ కూడా నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై భారత స్పిన్నర్లు సత్తా చాటారు. ఆఫ్ఘనిస్తాన్ కేవలం 35.3 ఓవర్లలో తన రెండో ఇన్నింగ్స్‌లో 112 రన్స్ చేసి ఆలౌటైంది.మూడో రోజు వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో సుందర్ 4, కుల్దీప్ మూడు వికెట్లు తీసుకున్నారు.

# సీఎం విజయ్‌కు చెక్ పెట్టిన ప్రజ్ఞానంద..




చెన్నై: నార్వే చెస్ టైటిల్ గెలిచిన గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద.. అదే ఊపులో ఉన్నారు. ఇవాళ తమిళనాడు సీఎం విజయ్‌ని కూడా ప్రజ్ఞానంద ఓ గేమ్ లో ఓడించారు. నార్వే టైటిల్ గెలిచిన సందర్భంగా సీఎం విజయ్‌ని ఆ రాష్ట్ర సెక్రటేరియేట్‌లో ప్రజ్ఞానంద కలిశారు. ఆ సమయంలో ఇద్దరూ కాసేపు సరదాగా చెస్ ఆడారు. అయితే కేవలం కొన్ని ఎత్తుల్లోనే సీఎం విజయ్‌కు గ్రాండ్‌మాస్టర్ చెక్ పెట్టేశారు. చెస్ స్టార్ ప్రజ్ఞానందకు 50 లక్షల ప్రత్యేక నజరానా సీఎం అందజేశారు. అయితే సీఎం విజయ్ చెస్ ఆడిన తీరును ప్రజ్ఞానంద మెచ్చుకున్నారు. సీఎంతో చెస్ ఆడడం అద్భుతమైన అనుభూతిని ఇచ్చిందన్నాడు. విజయ్, ప్రజ్ఞానంద చెస్ ఆడిన విలువల్స్‌ను రిలీజ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నగదు పురస్కారం తనలో ప్రేరణ ఇస్తోందన్నారు. సీఎం విజయ్ చెస్ ఆడుతారన్న సంగతి తనకు తెలియదని, చెస్ బోర్డు తెమ్మన్నారని, టేబుల్‌పై చెస్ ఆడామని ప్రజ్ఞానంద తెలిపారు. తన స్నేహితులతో కలిసి చెస్ ఆడేవాడినని సీఎం విజయ్ చెప్పినట్లు తెలిపారు. గేమ్ నేనే గెలిచినా, సీఎం బాగా ఆడారని అన్నాడు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.